క్లుప్తంగా

రేపు సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 28న పట్టణ కేంద్రంలోని కర్నాటి కల్యాణ వేదిక భవనంలో నిర్వహించనున్న పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశాన్ని బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీఈఓ సీత శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామన్నపేట : రామన్నపేట పీఏసీఎస్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 28న నిర్వహించనున్నట్లు నంద్యాల భిక్షంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మోడ్రన్ ధోబీ ఘాట్లు ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం : రజక వృత్తిదారులను కాపాడేందుకు ప్రభుత్వం అన్నిగ్రామాల్లో మోడ్రన్ ధోబీ ఘాట్‌లను ఏర్పాటు చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రజక వృత్తిదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎడిజర్ల భూపాల్, ఉప సర్పంచ్ భరత్ కుమార్‌లు, జెల్లా మల్లేష్, జూపల్లి లింగం, జూపల్లి జంగయ్య,జూపల్లి శ్రీకాంత్, జూపల్లి వెంకటేష్,జెల్లా పాపులు, జూపల్లి పాండు, ఎడిజర్ల బాల్‌రాజ్, నర్సింహ, నగేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని బీఆర్‌ఎస్ నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిలయ్య, పాండు, రమేష్, జాంగిర్, ఎట్టయ్య పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : 3,4,5వ తేదీల్లో నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నూరు నర్సింహ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు, నాయకులు పాక రమేష్, ఉడుత రమేష్, కరీం, రవి, చంద్రశేఖర్, మహేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ : మండల కేంద్రంలో తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను ఆదివారం బీజేపీ జిల్లా నాయకుడు చింతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్, నానచర్ల రమేష్, లగ్గోని వెంకటేశం, కొండూరు సురేష్, శ్రీను పాల్గొన్నారు.

శాంతిపూజ మహోత్సవం

భువనగిరి : మండలంలోని వడాయిగూడెంలో దుర్గమ్మ ఆలయంలో ఆదివారం శాంతి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండు మనీష్ , ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్, ముత్తయ్యగౌడ్, కిరణ్, యాదగిరి, శంకరయ్య, స్వామి, లక్ష్మయ్య, అమృత నరసింహ, సురేష్‌గౌడ్, శ్రీకాంత్, చంద్రయ్య, పోచయ్య, కలమ్మ, సంతోష, మాదవి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


బొబ్బల జితేందర్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జగత్‌పల్లి గ్రామంలోని శ్రీ సీతా రామాంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బొబ్బల జితేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇట్టమోని మహేశ్ యాదవ్, ప్రధానకార్యదర్శిగా మునుకుంట్ల సుమన్‌గౌడ్, కార్యదర్శిగా నోముల శేఖర్‌రెడ్డి, కోశాధికారిగా చిట్టమోని శ్రీశైలం, ప్రచారకార్యదర్శులుగా ఉడుతల బాలరాజ్, కొంతం కిషోర్ కార్యవర్గసభ్యులుగా వెంకటేశ్, బింగి మహేశ్, ఉడుతల కోటేశ్, పకీరు రాఘవేందర్ రెడ్డి, ఉడుతల రాందాస్ ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ పార్వతీ సమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. భాగంగా ఆదివారం గణపతి పూజ, హోమం, శ్రీ మాన్యాసం, వివిధ పండ్ల రసాలతో అభిషేకం , త్రిశూల పూజా, నవగ్రహ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి జయరామయ్య ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు దీక్ష

యాదగిరిగుట్ట రూరల్ : పరిహారం, ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని లప్పానాయక్ తండా వాసులు బస్వాపురం రిజర్వాయర్ వద్ద చేపట్టిన దీక్ష 11వ రోజూ కొనసాగింది. ఆదివారం నిర్వాసితులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. 206 ఎకరాలకు నష్ట పరిహారం , ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, దాతర్‌పల్లిలో పునరావాసం కల్పించాలని 11 రోజులుగా దీక్ష చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తమకు న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, నిర్వాసితులు పాల్గొన్నారు.


దీక్ష చేస్తున్న లప్పానాయక్ తండావాసులు

ఆధునిక హంగులతో గ్రంథాలయం

- రూ. 2 కోట్లతో నిర్మించిన భవనం
- ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యం
- అందుబాటులో 22,053 పుస్తకాలు
- నేడు ప్రారంభించనున్న మంత్రి జగదీశ్ రెడ్డి


నూతన గ్రంథాలయ భవనం


గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : విజ్ఞానాన్ని అందించే లైబ్రరీల ఆధునీకరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. మరుగునపడిన, శిథిలావస్థకు చేరిన లైబ్రరీలను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నది. డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో అధునిక హంగులు, సకల సదుపాయాలతో నిర్మించిన గ్రంథాలయం ప్రారంభానికి సిద్ధమైంది. సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించనున్నారు.

రూ. 2 కోట్లతో నిర్మాణం..

జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తా సమీపంలో ఆర్ అండ్‌బీ కి చెందిన సుమారు 1815 గజాల స్థలంలో నూతన గ్రంథాలయ భవనం నిర్మించారు. ఇందుకోసం కోల్‌కత్తాకు చెందిన రాజారాంమోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ నుంచి రూ. 1 కోటి, గ్రంథాలయం నుంచి రూ. 1 కోటి నిధులతో అధునిక హంగులతో భవనాన్ని నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో పత్రికల విభాగం, మొదటి అంతస్తులో బుక్ సెక్షన్, రిఫరెన్స్, ఇంటర్నెట్, 150 నుంచి 200 వరకు కూర్చొని చదువుకునే విధంగా రీడింగ్ గదులను ఏర్పాటు చేశారు. నీటి వసతితో పాటు అన్ని సకల సదుపాయాలు కల్పించారు.

22,053 పుస్తకాలు

ప్రస్తుతం జిల్లా గ్రంథాలయంలో 1755 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో 22,053 పుస్తకాలు ఉన్నాయి. నిత్యం 80నుంచి 110 మంది వరకు పాఠకులు గ్రంథాలయానికి వస్తుంటారు. గ్రంథాలయంలో ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నారు. ప్రస్తుతం 3 కంప్యూటర్లు ఉండగా వీటి సంఖ్య 8కి పెంచనున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ నిధుల నుంచి వచ్చే రూ. 5 లక్షలతో ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయనున్నారు.

పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి



మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సహకారంతో నూతన జిల్లా గ్రంథాలయ భవనం నిర్మించాం. నేడు మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించనున్నాం. పాఠకులకు అన్ని సౌకర్యాలతో నిర్మించబడిన భవనం. ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– జడల అమరేందర్‌గౌడ్,
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

నూతన గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా గ్రంథాలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆయన సమ్మద్ చౌరస్తా నుంచి భారత్ టాకీస్ వరకు జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి


తుర్కపల్లి : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ

తుర్కపల్లి: దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రుస్తాపూర్, దత్తాయపల్లి గ్రామాల్లో దొంగతనాలు అరికట్టేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వెన్నకూచి రాంమోహన్‌శర్మ, వంకరి లావణ్య, ఎంపీటీసీ సభ్యులు మోహన్‌బాబునాయక్, కరుణాకర్, ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

వలిగొండ : దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని గొల్నెపల్లి, నెమిలకాల్వ, జాలుకాల్వ గోకారం వర్కట్ పెల్లి గ్రామాల ప్రజలకు దోపిడీ, దొంగతనాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

ఆలేరురూరల్ : ఏప్రిల్ 2న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో కేజీఎన్ గార్డెన్ జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ ఏరాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ప్యాక్స్ చైర్మన్ మల్లేశం, మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశం, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కౌన్సిలర్లు బేతిరాములు, నర్సిహులు, బాలస్వామి, పూల శ్రవణ్, ఐలి కృష్ణ, కుండె సంపత్, నాగరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

బీబీనగర్ : మండల కేంద్రంలోని పీఆర్‌జీ గార్డెన్‌లో సోమవారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి జగదీశ్ రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

కొనపూరి సాంబశివుడికి ఘన నివాళి


భువనగిరి : సాంబశివుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి


వలిగొండ : సాంబశివుడి స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : బీఆర్‌ఎస్ పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు కొనపురి సాంబశివుడి వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్ పట్టణ, మండల కమిటీల అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, నాయకులు స్వామి, లిలితా యాదవ్, కిష్టయ్య, వీరేశం, సురేష్, రమేష్, యేసు, రమేష్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, కౌన్సిలర్లు మల్లికార్జున్, మురళి, పాండు, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

సాంబశివుడి ఆశయ సాధనకు కృషిచేయాలి

వలిగొండ : సాంబశివుడి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని దాసిరెడ్డిగూడెంలో ఆదివారం సాంబశివుడి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూనపురి స్వర్ణలత, అనిల్ , మొగుళ్ల శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి,పలుసం రమేష్, నోముల మల్లేష్,ఎమ్మె లింగ స్వామి,నారి మల్లేష్, కునపురి శ్రీశైలం, మాద శంకర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం టీఆర్‌ఎస్ నేత కొనపురి సాంబశివుడి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిల్వేరు బాలనర్సింహ, గునిగంటి మల్లేశం, కందాడి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దొడ్డమోని చంద్రంయాదవ్, మహేశ్, చింతకింది కిరణ్, వేముల సుమన్, పాక రమేశ్, కొమ్ము శ్యామ్, కిరణ్, లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో ఆదివారం కొనపూరి సాంబశివుడి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెట్టి శివప్రసాద్, ఏటెల్లి పరమేష, సుర్వి రమేష్, సంతోష్, కడారి మహేష్, విష్ణు, ఉపేందర్, చిరబోయిన రవి, కొండగడప చింటు, జెల్లెల మత్స్యగిరి, బత్తిని ఉపేందర్, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే


మేరు సంఘం కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : మేరు కులస్తులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అర్బన్‌కాలనీలో జరిగిన మేరు సంఘం పట్టణ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అడహాక్ కన్వీనర్ తాళ్ల భాస్కర్, కిరణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు కీర్తి సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు రేణికుంట్ల విఠల్, ది కొండ వెంకటేష్, ఆదిమూలం బాలరాజ్, ప్రధాన కార్యదర్శి మేడిగ జగదీష్, కొత్త కృష్ణవేణి, గౌరిశంకర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎల్లమ్మ, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం


భూదాన్‌పోచంపల్లి : బహిరంగ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు


బొమ్మలరామారం : ప్రచారం నిర్వహిస్తున్న దాసరి పాండు

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కనుముకుల, భీమనపల్లి గ్రామాల్లో జన చైతన్య యాత్ర వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలన్నారు. బీజేపీ మతోన్మాదం, మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం జనచైతన్య యాత్రలను చేపట్టి ప్రజలను జాగృతం చేస్తున్నామన్నారు. ఈ నెల 28న భువనగిరికి చేరుకుంటున్న యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, కల్కూరి భిక్షపతి, బూరుగు భిక్షపతి, జనార్దన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మల్లయ్య, సామల బుచ్చిరెడ్డి, భీమయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

మోత్కూర్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం తలపెట్టిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటర్సు అన్నారు. ఆదివారం సీపీఎం పాలడుగు గ్రామ శాఖ సమావేశాన్ని కొంపల్లి ముత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ఎనిమిదేళ్ల పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : భువనగిరిలో ఈ నెల 28న నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండలంలోని బోయిన్‌పల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించలేని కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, రమేష్, నరేష్, బాబు, యాదగిరి, మైసయ్య, ఎల్లమ్మ, జయమ్మ, పెంటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మగాని ధర్మభిక్షం ప్రజల మనిషి


భువనగిరిటౌన్ : ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మోత్కూర్ : నివాళులర్పిస్తున్న నాయకులు


చౌటుప్పల్ : నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు


భూదాన్‌పోచంపల్లి : ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

భువనగిరిటౌన్ : బొమ్మగాని ధర్మభిక్షం ప్రజల మనిషి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండ్ల లక్ష్మయ్య అన్నారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, కౌన్సిలర్ సభ్యుడు మరిపెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : మోత్కూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, బీసు సత్తయ్య, ఉపాధ్యక్షుడు మెదల కృష్ణ, మొరిగాల రాజయ్య, చంద్రయ్య, మల్లేష్, మరాఠీ నర్సయ్య, ఆంజనేయులు, కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామంలో మాజీ పార్లమెంటు సభ్యుడు బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ మండల కార్యదర్శులు చిగుళ్ల లింగం, మూల పోచయ్య, చెడిదీపు రామస్వామి, వెంకటయ్య, నర్సింహులు, ప్రభాకర్, బాలనర్సయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. తంగడపల్లి చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీపీఐ , గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, శ్రీనివాస్, బత్తుల లక్ష్మయ్య, నర్సింహ, మల్లేష్, మల్లేష్, అశోక్, సతీష్, బాలకృష్ణ, లింగస్వామి, రమేష్, జంగయ్య, రామలింగం, వెంకటేశ్, సుధాకర్, రెహ్మాన్, నాగరాజు, మహేష్, సంపత్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని ఆదివారం సీపీఐ, గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొలగాని సత్యనారాయణగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, తండ కృష్ణ, బొలగాని లక్ష్మీనారాయణ, బొలగాని అశోక్, బాలరాజు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో, జనాగాం గ్రామంలో గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గీత పనివారల సంఘం నాయకులు పందుల యాదగిరి, బెల్లంకొండ శంకరయ్య, నాతి కృష్ణయ్య, బోంగు చంద్రయ్య, కొండూరి లక్ష్మయ్య, యాదయ్య, వెంకటయ్య, లింగయ్య, బుచ్చయ్య, శ్రీను, నర్సింహ, యాదయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : గీతపనివారల సంక్షేమం కోసం బొమ్మగాని ధర్మభిక్షం అందించిన సేవలు మరువలేనివని సీపీఐ మండలకార్యదర్శి ఊట్కూరి నర్సింహ, గీత పనివారల సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ధర్మభిక్షం 12వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలగోని మలయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, గోపగోని మీనయ్య, శివరాత్రి సమ్మయ్య, కూనూరు లక్ష్మీనర్సింహ, భూపతి నర్సింహ, శంకరయ్య, శంకరయ్య, ఆకిటి స్వామి, బోయపల్లి మల్లేశం, వెంకటయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బండి మహేశ్, గౌడ సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్, తంతరపల్లి శ్రీనివాస్, గునిగంటి వెంకటేశ్, శంకర్, బాలయ్య, కట్కూరి పాండు, వేముల సుమన్, బొంగు కార్తీక్, జైగౌడ్, శివ, వంశీ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బండి మహేశ్, గౌడ సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్, నాయకులు తంతరపల్లి శ్రీనివాస్, గునిగంటి వెంకటేశ్, శంకర్, చెరుకు బాలయ్య, కట్కూరి పాండు, వేముల సుమన్, బొంగు కార్తీక్, జైగౌడ్, బొంగు శివ, బొడిగె వంశీ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి


రాజాపేట : మాట్లాడుతున్న లక్ష్మయ్య

రాజాపేట : శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆ సంస్థ జిల్లా కన్వీనర్ లక్ష్మయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదల్, ఆధ్యాత్మిక కన్వీనర్లు టీ విజయ్, సాయి కృష్ణ, ఆధ్యాత్మిక కన్వీనర్ సమితీల కన్వీనర్లు పుసునాల రామచంద్రం, మాడిశెట్టి సత్యనారాయణ, కృష్ణమూర్తి, సభ్యులు రాజేశ్వర్, ప్రవీన్, సుదర్శన్, శ్రీను, బాలకిషన్, వెకంటేశం, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం


మోత్కూర్ : ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

మోత్కూర్ : మున్సిపాలటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన జిట్టా బాలకృష్ణ ఇటీవల మృతి చెందాడు. కాలనీవాసులు సమకూర్చిన రూ.49000 వేలను ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన కురిమిళ్ల మల్లయ్య (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సోమిరెడ్డి ఆదివారం కురిమిళ్ల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, నాయకులు పాండు, రమేష్, మల్లేష్, పరుశురాములు రామయంద్రు, సామేల్ కిష్టయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొమ్మాయిగూడెం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక రమేష్‌కు ఆదివారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ. 70వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు వనం చంద్రశేఖర్, పున్న రమేష్, పిట్ట వెంకట్‌రెడ్డి, గుర్జాల అంజిరెడ్డి, గోపగోని సహదేవ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన నూకల సైదులుకు మంజూరైన రూ.29వేల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, కన్నెబోయిన బలరాం, బొక్క మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27 మేకల అపహరణ

బీబీనగర్ : మండలంలోని నెమురగొములలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ మంద నుంచి 27మేకలు అపహరించుకుపోయా రు. వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన తెల్జూరి రాములు తన మేకలను దొడ్డిలోకి వదిలి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం వచ్చి చూసే సరికి మేకలను అపహరించుకుపోయినట్లు గుర్తించారు. భాదితుడి ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చేగూరి మల్లేశం సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో రేఖల బాలరాజు, చేగూరి శంకర్, అజయ్, పరమేష్, మోహన్, నరగొని రాజు, పాపయ్య పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

రాజాపేట : మండలంలోని పాముకుంట నుంచి మల్లగూడెం వరకు నిర్మిస్తున్న రోడ్డు, కల్వర్టు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని పాముకుంట గ్రామస్తులు ఆదివారం కల్వర్టు వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంగ నరేష్, ఎండీ మగ్దుమ్, అబ్దుల్, కనకయ్య పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు గాయాలు

భువనగిరి : రోడ్డు ప్రమాదంలో కౌన్సిలర్‌కు గాయాలయ్యాయి. ఘటన శనివారం భువనగిరిలో జరిగింది.వివరాల ప్రకారం.. కౌన్సిలర్ పంగరెక్క స్వామి బైక్‌పై పట్టణ శివారులోని వెంచర్ వద్దకు వెళ్లి వస్తుండగా కారు ఢీకొట్టడంతో గాయపడ్డాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.